

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 28-1-2026 పేజీ :16


## సైబర్ బాధితులకు అండగా జిల్లా పోలీసులు

- బాధితునికి 20,000 బ్యాంకు చెక్కు కోర్టు ద్వారా తిరిగి అం దజేత
- 1930 ద్వారా ఫిర్యాదు
- సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది
- డబ్బు తిరిగి అందజేయడంతో సంతోషం వ్యక్తం చేసిన సైబర్ క్రైమ్ బాధితుడు

11



# బల్దియాల్లో ఎన్నికల నగారా

### 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎలక్షన్

### ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఫలితాలు

- రేపటి నుంచి ఈ నెల 30 వరకు నామినేషన్లు
- 31న స్క్రూట్నీ.. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు
- 16వ తేదీన మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక
- 8,203 పోలింగ్ కేంద్రాలు..136 చోట్ల కౌంటింగ్
- గుర్తుల కేటాయింపు తర్వాత ప్రచారానికి మిగిలేది ఆరు రోజులే
- పట్టణాల్లో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



13

## జోష్ పెంచబోతున్న మున్సిపల్ ఎన్నికలు

- రేపటి నుండి మున్సిపల్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం
- నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ధ్యేయం
- ఎన్నికల కోడ్ ముగిసే వరకు ర్యాలీలు, రాస్తారోకో లు పూర్తిగా నిషేధం
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



11

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ లో స్వీకరణ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 27,( ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డులకు సం బంధించిన నామినేషన్ ల స్వీ కరణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరి శీలించారు.స్థానిక టిటిడిసిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన అనం తరం, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అ ధికారులకు పలు సూచనలు చేశారు. 49 వార్డుల నామినేష న్ల స్వీకరణకు మొత్తం 17 టే బుల్స్ ఏర్పాటు చేసి, రిటర్నింగ్ అధికారులను నియమించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు ఎ లాంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని మౌలిక సదుపా యాలు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. ఈ పరిశీ లనలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధి కారులు, ఎన్నికల విభాగం సి బ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాలలో సమ్మక్క సారలమ్మ జాతరకు పూర్తి అయిన ప్రత్యేక ఏర్పాట్లు



**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** సమ్మక్క సారలమ్మ జాతరకు మంచిర్యాలలో అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి.. మేడారం జాతర సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల గోదావరి నది నది వద్ద సమ్మక సాలమ్మ జాతర పెద్ద ఎత్తున జరుగుతుంది. జాతరకు మంచిర్యాల పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలైన బెల్లంపల్లి ,మందమర్రి, శ్రీరాంపూర్, రామకృష్ణపూర్ తదితర ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తమ కుటుంబాలతో ఇక్కడి సమ్మక్క సారలమ్మ జాతరకు తరలివస్తారు. దాంతో మంచిర్యాల పట్టణంలో అలాగే గోదావరి నది వద్ద సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ప్రజలు లక్షకు పైగా హాజరవుతారు. ఇక్కడి జాతరకు వచ్చే ప్రజలు లేదా భక్తుల కోసం సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి అనగా బుధవారం మూడు రోజులపాటు జరిగే జాతరకు వచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం తాగడానికి, విద్యుత్తు, వసతి సౌకర్యాలతో పాటు పరిసర ప్రాంతాలను చదును చేసి సిద్ధం చేశారు.అలాగే వైద్యం కోసం శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు .కొందరు ప్రైవేటు ఆసుపత్రుల వారు బిరాలను ఏర్పాటు చేయనున్నారు . సమ్మక్క, సారలమ్మ లతోపాటు పడిగిద్ద రాజు ఇతర దేవతల గద్దెలను కూడా ప్రతిష్టించారు. సమ్మక్క, సారలమ్మ అమ్మల గద్దేలను పసుపు,కుంకుమ లాంటి రంగులతో అందంగా తీర్చిదిద్దారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో పోవడానికి సాధారణ దర్శనము అలాగే ప్రత్యేక దర్శనం కోసం రెండు వేరువేరు క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఇక ఈ జాతరలో పాల్గొని మొక్కులు చెల్లించే భక్తుల కోసం మంచిర్యాల ఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి గోదావరి నది వద్ద జరిగే జాతర వరకు కోళ్లు, బెల్లం, బొమ్మల దుకాణాల ఏర్పాట్లతో ఈ ప్రాంతమంతా జాతర ప్రారంభం కి ఒకరోజు ముందు నుంచే సందడిగా మారింది. ఇప్పటికే గోదావరి నదిలో నీరు లేకపోవడం వల్ల నదిలోని ఇసుకలో టెంట్లు వేసుకుని వ్యాపారస్తులు, అలాగే ప్రజలు తాత్కాలిక నివాసానికి ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం పోలీసు అధికారులు గోదావరి నది తీరం వద్ద క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జాతర నాలుగు రోజులపాటు జరగడానికి భారీ ఎత్తున బందోబస్తు చర్యలను చేపట్టారు.

# చెన్నూరులో కాంగ్రెస్ పతనానికి మంత్రి నాయకత్వమే కారణమా..

**ఢీల పడుతున్న పార్టీ -- అయోమయంలో స్థానిక క్యాడర్**

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 27 ప్రజా జ్యోతి :** చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడు సాధారణ అసంతృప్తి దశను దాటి, లోతైన రాజకీయ సంక్షోభంగా మారుతోందన్న విశ్లేషణ బలంగా వినిపిస్తోంది. అధికారంలో ఉన్న పార్టీ అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీ బలం రోజురోజుకీ క్షీణించడం వెనుక మంత్రి నాయకత్వ వైఫల్యమే ప్రధాన కారణమన్న ఆరోపణలు బహిరంగంగా వినిపించడం గమనార్హం. నియోజకవర్గంలో పార్టీని నడిపించాల్సిన సీనియర్ నాయకులు, ఉద్యమాల ద్వారా ఎదిగిన కార్యకర్తలు పూర్తిగా పక్కనపడ్డారని కాంగ్రెస్ శ్రేణులే అంటున్నాయి. మంత్రి చుట్టూ కొద్ది మంది మాత్రమే నిర్ణయాలు తీసుకుంటుండగా, పార్టీ కోసం త్యాగాలు చేసిన నాయకులు అవమానానికి గురవుతున్నారన్న భావన క్యాడర్?లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత అలక కాదు -- పార్టీ నిర్మాణమే బీటలు వారుతున్న సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**పంచాయతీ ఎన్నికల ఫలితాలే హెచ్చరిక గంటలు**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా విఫలమవడం యాధృచ్ఛికం కాదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉండాల్సిన నాయకత్వం, ఎన్నికల సమయానికి మాత్రమే కనిపించడం వల్ల ప్రజల్లో నమ్మకం కోల్పోయిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అయినప్పటికీ, ఆ ఓటమిని ఆత్మవిమర్శగా తీసుకోవాల్సిన చోట, అదే దారిలో ముందుకు సాగుతున్నారన్న ఆరోపణలు పార్టీ భవిష్యత్తుపై మరింత అనుమానాలు పెంచుతున్నాయి. 'పారాషూట్ మంత్రి'

**రాజకీయాలు -- స్థానికతకు మచ్చ**

చెన్నూరు ప్రజల్లో మంత్రి 'మనవాడు' అన్న భావన లేకపోవడమే కాంగ్రెస్?కు అతిపెద్ద లోపంగా మారిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. నియోజకవర్గానికి అరుదుగా రావడం, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం, స్థానిక నాయకులను కలుపుకోకపోవడం వల్ల ఆయన 'పారాషూట్ మంత్రి'గా ముద్రపడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఇది కేవలం ప్రజల అభిప్రాయమే కాదు -- పార్టీలోని క్యాడర్ కూడా ఇదే భావనలో ఉందనడం ఆందోళనకరం.

**పార్టీని వీడే పరిస్థితి -- ప్రమాదకర సంకేతం**

పార్టీలో గుర్తింపు లేకుండా పోయిందంటూ కొందరు కీలక నాయకులు వేరే దారులు వెతుకుతున్నారన్న ప్రచారం ఇప్పుడు రాజకీయంగా కీలకంగా మారింది. ఇది జరిగితే, కాంగ్రెస్?కు చెన్నూరులో కోలుకోలేని నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. నాయకులు వెళ్లిపోతే కేవలం వ్యక్తులే కాదు -- వారి వెంట క్యాడర్ కూడా వెళ్లే ప్రమాదం ఉందన్నది పార్టీ పెద్దలు గమనించాల్సిన నిజం.

**మున్సిపల్ ఎన్నికలు -- తుదిపరీక్ష**

ఈ పరిస్థితుల్లో రాబోయే మున్సిపల్ ఎన్నికలు మంత్రి నాయకత్వానికి తుదిపరీక్షగా మారనున్నాయి. ఇప్పటికైనా పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి పెట్టి, స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయకపోతే, పంచాయతీ ఎన్నికల ఓటమి మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘాటుగా పునరావృతమయ్యే అవకాశాలు ఉన్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.



# కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మంచిర్యాల నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీబీజి రామ్ జి పథకంగా మార్పు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జి రహమత్ ఉస్సెన్ అధ్యక్షతన ఈరోజు హజీపూర్ మండలంలోని రాపల్లి గ్రామంలో, లక్షెట్టిపేట్ మండలంలోని అంకతిపల్లి గ్రామంలో, దండేపల్లి మండలంలోని పాత మామిడిపల్లి గ్రామంలో చేపట్టారు. ఈ కార్యక్రమ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మండలాల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, తోట రవి, పింగిలి రమేష్, సర్పంచులు , ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ కు మంగళవారం సమ్మె నోటీసు ఇచ్చారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రలోని బిజేపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వ్యతిరేక విధానాలపై దేశం లో ని కార్మిక సంఘాలు గలం విప్పుతూ, అన్ని కార్మిక సంఘాలు ఐక్య వేదికతో ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరించడం మానుకోవాలని, కోల్ ఇండియా బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ సంస్తలకి అప్పగించ కూడదని, కమర్షియల్ మైనింగ్ ని వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకి హై పవర్ వేతనాలు చెల్లించాలని, ఇతర అనేక కార్మిక వ్యతిరేఖ విధానాలను వెంటనే ఆపివేయాలని తెలిపారు . ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయండం అత్యంత నీచమైన చర్యగా భావిస్తూ కార్మిక, కర్షక, ఉద్యోగులు ఏకతాటిపై వ్యతిరేకిస్తున్నారని ఈ విధానాలకు అడ్డుకట్ట వేయటానికి ఈ సార్వత్రిక సమ్మె హెచ్చరిక సమ్మె అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు శ్రీపతి బానిష్ , సాయిల శ్రీనివాస్, తుమ్మల కిషన్ రెడ్డి, తోడే సుధాకర్, నూనెటి శ్రీనివాస్, పోలు సంపత్ పాల్గొన్నారు.



# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరద గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది వద్ద, అలాగే పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతంలోని గోదావరి నది వద్ద సమ్మక్క, సారలమ్మ జాతర నేటి నుంచి ప్రారంభం కానున్నది. నాలుగు రోజులపాటు జరిగే జాతరలో భక్తులు లక్షలాదిమంది పాల్గొంటారు. అధకార యంత్రాంగం భక్తుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అయితే ఈ రుదు ప్రాంతాల్లో ఉన్నగోదావరి నదిలో నీరు ఎండిపోయి ఇఉక కనిపిస్తున్నది . భక్తులు నదిలో పుణ్యా స్నానాలు ఆచరించడానికి సరిపడా నీరు లేదు. మంచిర్యాల గోదావరి నదిలో మంచిర్యాల పట్టణం గోదావరి యువతలి నుంచి అవతల వైపు ఉన్న అంతర్గామం కు సమీపంలో ఒక పాయగా నీరు పారుతున్నది.ఇవతలి వైపు వైపు నుంచి అవతలి వైపు ఉన్న నీటి ప్రవాహం వరకు వెళ్లాలంటే ఇసుకలో దాదాపు కిలోమీటర్ కు పైగా నడవాలి. భక్తులకు ఈ పుణ్య స్థానాల విషయంలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. దాంతో గోదావరిఖని, మంచిర్యాల ప్రాంతాల్లో వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చి పుణ్యం స్నానాలు ఆచరించే భక్తుల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని వదులుతున్నారు. దాంతో ఈ సమస్య దాదాపుగా పరిష్కారానికి వచ్చే అవకాశం ఉన్నది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరద గేట్లను ఎత్తి మంగళవారం నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున ప్రమాదకర ప్రవాహ ప్రాంతాలలోకి ప్రవేశించకుండా అత్యంత అప్రమత్తత పాటించాలని రామగుండం. ఇరిగేషన్ డివిజన్ నం.7,



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రవీంద్ర చారి ప్రజలకు సూచించారు. ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా మిత్రులకు, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలకు ఈ విస్యయాన్ని తెలియ ఖపరుస్తున్నామని అన్నారు .రామగుండం అలాగే మంచిర్యాల నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమ్మక్క--సారలమ్మ గద్దెల దర్శనానికి విచ్చేసే భక్తుల పుణ్యస్నానాల నిమిత్తం మంగళవారం సాయంత్రం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరద గేట్లను ఎత్తి, సుమారు 1000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయుటకు అవకాశం ఉన్నదని వివరించారు .ఈ నేపథ్యంలో, నది పరివాహక ప్రాంతం (దిగువ ప్రవాహ ప్రాంతం) లో పుణ్యస్నానాలు చేయుటకు వెళ్లే భక్తులు, చేపలు పట్టుటకు వెళ్లువారు, పశువులు, గొర్రెలను మేపుటకు వెళ్లువారు, పల్లెకారులు, గొర్రెకాపరులు , రైతులు అప్రమత్తంగా ఉండాలని నీటితో లోతైన ప్రదె3శాలు ఉన్నాయని ప్రజల భద్రత దృష్ట్యా అందరూ సహకరించగలరని కోరారు .

# మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగరా

**మంచిర్యాలరూరల్ జనవరి27(ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికల నగారా మోగింది.స్థానిక సంస్థల పాలనకు కీలకమైన ఈ ఎన్నికలతో రాష్ట్ర రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్ రాణికుముదుని అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మౌలిక స్థాయి పాలనకు ఈ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మంచిర్యాల జిల్లాలో కీలక పోరు ఈఎన్నికల్లో భాగంగా మంచిర్యాల జిల్లాలోని మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్?తో పాటు లక్షెట్?పేట్, చెన్నూరు,బెల్లంపల్లి మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.ఈ పట్టణాలు రాజకీయంగా,ఆర్థికంగా ప్రాధాన్యత కలిగినవిగా ఉండటంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే వ్యూహాలు రచించడంలో నిమగ్న మయ్యాయి. ముఖ్యంగా మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పార్టీల అధిష్ఠానాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఎన్నికల షెడ్యూల్ వివరాలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జనవరి28 నుంచి జనవరి 30 వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఖజనవరి 31న నామినేషన్ల పరిశీలన జరగనుంది.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సంబంధిత ఎన్నికల అధికారి ప్రకటించనున్నారు.అదే రోజు నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఎన్నికల కమిషన్,పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరగనుంది.డబ్బు, మద్యానికి నోఎంట్రీ ఎన్నికల సందర్భంగా అక్రమాలకు తావివ్వబోమని ఎన్నికల కమిషన్ కఠినంగా హెచ్చరించింది.ఓటర్లను డబ్బు లేదా మద్యంతో ప్రలోభ పెట్టే అభ్యర్థులు,రాజకీయ పార్టీలపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాణికుముదుని స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి అమలు కోసం ప్రత్యేక బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు,స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్?ను రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు.

**ఫిబ్రవరి 16న పాలకవర్గాల కొలువు**

ఎన్నికల అనంతరం ఫిబ్రవరి 16న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్లలో చైర్?పర్సన్,వైస్ చైర్పర్సన్,మేయర్,డిప్యూటీ మేయర్?ల ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది.అదే రోజున కొత్త పాలకవర్గాలు అధికారికంగా కొలువు తీరనున్నాయి. రాజకీయ పార్టీల వ్యూహాలు స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో పార్టీలన్నీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు,తాగునీరు, డ్రైనేజీ,రోడ్లు,పారిశుధ్యం వంటి అంశాలను ప్రధాన అజెండాగా చేసుకుని ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం జరుగుతోంది.అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణలు,యువత,మహిళల ప్రాతినిధ్యం వంటి అంశాలు కీలకంగా మారాయి.

**ప్రజాస్వామ్య పండుగలో ప్రజల పాత్ర**

మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలాంటివని ఎన్నికల కమిషన్ పేర్కొంది. పట్టణాల అభివృద్ధి దిశను నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు బాధ్యతగా పాల్గొనాలని ఖపిలుపునిచ్చింది.స్వేచ్ఛాయుతంగా, నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అధికారులు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.అభ్యర్థులు,రాజకీయ పార్టీలు ప్రచారానికి సిద్ధమవుతుండగా, ఓటర్లు కూడా మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. ఖఈఎన్నికల ఫలితాలు పట్టణాల భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్నాయి.



# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల చూపు బీజేపీ వైపు

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల చూపు బీజేపీ వైపు ఉన్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు . మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ జోన్ 26 (సుందరయ్య కాలనీ), 3 వ డివిజన్ లలో (కృష్ణ కాలనీ) బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారానని నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు . గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో అనేక సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మంచిర్యాలలో బీజేపీ మేయర్ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో మంచిర్యాల నగరాన్ని ఒక్క స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, సత్రం రమేష్, బరుపాటి మారుతి, రావణవేణి శ్రీనివాస్, పానుగంటి మధు, బుసారపు తిరుపతి, మహేందర్, సిరికొండ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆశయ సాధన కోసం రేణి ఫౌండేషన్

# కలమడుగు పాఠశాలలో 1,40,000 ట్రాక్ సూట్స్ పంపిణీ

**జన్నారం,జనవరి27(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని తలమడుగు ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న రేణికుంట కవిత ఆమె సోదరుడు రేణిగుంట నవీన్ కుమార్ లు వారి అమ్మ ఆశయ సాధన కోసం పేద విద్యార్థులకు సహాయం చేయలని దృక్పథం తో రేణి ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ రేణి ఫౌండేషన్ ద్వారా మంగళవారం రోజున మండలంలోని కలమడుగు ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇంగ్లీష్, తెలుగు మీడియం కు చెందిన 262 మంది విద్యార్థులకు రూపాయలు 1,42,000 వేల విలువగల ట్రాక్ సూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి మాట్లాడుతూ గతంలో కూడ రేణి ఫౌండేషన్ ద్వారా రేణిగుంట కవిత పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ కొనుగోలు కోసం 10,000, స్పోర్ట్స్ డ్రెస్సెస్, సౌండ్ సిస్టం, ఇతరత్ర వాటి కోసం పదివేల రూపాయలు డొనేట్ చేశారని, అదేవిధంగా ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులందరికీ ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారని అన్నారు. రేని ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిద్దరిని జిల్లా విద్యాధికారి యాదయ్య, గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఉప సర్పంచ్ లింగన్న, చైర్మన్ సునీత, ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి మరియు ఉపాధ్యాయులు అభినందించారు



# పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి




**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు .సృష్టికి మూలం స్త్రీ,పురుష కలయిక అని భావిస్తున్నామని, కొన్ని యుగాలనుంచి పురుష అహంకారం వలన స్త్రీకి స్వేచ్ఛ లేక వంటిల్లికి పరిమితం కాబడింది.స్త్రీ ఉన్నత చదువులు చదివినను రాజకీయం రంగం, ఉద్యోగ రంగం లో మగవారిదే పై చేయిగా ఉంది.చివరకు చట్టం మహిళలకు విద్య,ఉద్యోగాలలో 33%రిజర్వేషన్ కల్పించడం వలన వారికి ఊరట కలుగుతుందని, నేటి నాగరిక ప్రపంచంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై,పిల్లలు ఉద్యోగ నిమిత్తం నగరాల్లో జీవిస్తూ వృద్ధ దంపంతులు గ్రామాల్లో ఒంటరిగా బిక్కుబిక్కుమని జీవిస్తున్నారన్నారు .వీరికి ఆదరణ కరవైపోతుందని, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం శుభ పరిణామమని ,.వృద్ధ దంపతులు ఇద్దరు కలిసి ఒకరికి ఒకరు తోడుగా వైద్యశాలలకు,తీర్థ యాత్రలకు,తమ తోటి బంధువులను కలుసుకోవడానికి ప్రయాణం చేయడం నిత్య సత్యం.బస్సులో ప్రయాణం చేసేటప్పుడు దంపతుల్లో ఒకరైన భార్యకు ఉచిత టికెట్, భర్త టికెట్ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు .మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో సీట్లన్నీ మహిళలతో నిండి పోతున్నాయని, టికెట్ కొన్న భర్తలకు సీటు లభించక నానా అవస్థలు పడుతున్నారని, నేడు ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మించి ఉన్నవని, కానీ జనాభా తగ్గట్లుగా బస్సు సౌకర్యం లేదని, .దీని వలన సీనియర్ సిటీజన్స్ తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆటోలో ప్రయాణం చేస్తున్నారన్నారు .ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం కత్తి మీద సాము లాంటిదని, ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రైవేట్ వాహనాల ప్రమాదాలు జరగడం తరచు చూస్తున్నామని, సమాజానికి మార్గదర్శకులుగా ఉన్న సీనియర్ సిటిజన్స్ కు ప్రభుత్వం తరపున ఎలాంటి ప్రోత్సహం లభించుట లేదన్నారు .అధికంగా బస్సు టికెట్ రేట్లు పెరగడం వలన ఆర్థిక భారంతో సీనియర్ సిటీజన్ల చివరి కోరికైనా తీర్థ యాత్రల దర్శనానికి నోచుకోక బాధపడుతున్నారు.విద్యార్థులకు పాత్రికేయులకు,వికలాంగులకు ప్రభుత్వాలు ఉచిత బస్సు పాసులు జారీ చేస్తున్నాయని, 60 సంవత్సరాలు దాటిన పురుషులకు ఉచిత బస్సు పాసులు ఇచ్చి సమాజానికి వారు చేసిన సేవలను గుర్తించి గౌరవించే భాద్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు .తమిళ నాడులో ఒక రాజకీయ పార్టీ తాము అధికారంలో వస్తే మగవారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇస్తుందని, అది ఎంత వరకు అమలు అవుతుందో చూడాలన్నారు . పేదరికంలో ఉన్న స్త్రీలను 55 సంవత్సరాలకే వృద్ధులుగా గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వం వృధ్యాప్య ఆసరా పెన్షన్ ఇస్తుంది.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుంఛి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలన్నారు . సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు భక్తుల కోసం ప్రత్యేక ఆర్టీసీ ఏర్పాటుచేసిన శిబిరంలో వైద్య శిబిరం ఏర్పాటు

- 24 గంటల పాటు అందుబాటులో వైద్యులు, సిబ్బంది
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు భక్తులు పోవడానికి ఆర్టీసీ ఏర్పాటుచేసిన శిబిరంలో వైద్య శిబిరమును 24 గంటల పాటు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత మంగళవారం తెలిపారు . మంచిర్యాల జిల్లాలో జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాల గ్రౌండ్లో సమ్మక్క సారాలమ్మ జాతర పోవడానికి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ద్వారా ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్య శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ప్రారంభించారు. దీనికోసం వైద్యులను వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు అదేవిధంగా అత్యవసర మందులు 108 అంబులెన్స్ సర్వీసులను ఉపయోగిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని తెలిపారు . భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరని, ఎలాంటి సమస్యలున్న మైద్య శిబిరమును సందర్శించాలని ముఖ్యంగా కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శ్రీ సమ్మక్క సారలమ్మ దర్శించుకోవడానికి దర్శించుకుంటున్న భక్తులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో వైద్యులు, వైద్య సిబ్బంది డి పి హెచ్ ఎన్ పద్మ లు పాల్గొన్నారు

# తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి


**మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్ పరిశీలించిన:ఎస్పీ**

**నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి**

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** ప్రారంభమయ్యే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఎస్పీ నితిక పంత్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉన్నట్లు, ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కేంద్రాల వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు. ఎస్పీ వెంట సీఐ బాలాజీ వరప్రసాద్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.



# అక్రిడిటేషన్ ముసుగులో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు



**మంచిర్యాలరూరల్ జనవరి27(ప్రజాజ్యోతి):** సమాచార--పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక జారీ చేసిన తాజా ప్రకటన జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది.సమాచార పౌర సంబంధాల శాఖ నుంచి అధికారికంగా అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టులకు మాత్రమే వాహనాలపై 'ప్రెస్' అని రాసుకునేందుకు అనుమతి ఉంటుందని,అక్రిడిటేషన్ లేని వ్యక్తులు లేదా ఇతర సంస్థలకు చెందిన వారు వాహనాలపై 'ప్రెస్' అని రాసుకుంటే అది మోటారు వాహన చట్టానికి విరుద్ధమని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఇందుకోసం తనిఖీలు కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. పైకి చూస్తే ఇది చట్ట అమలులా కనిపించినా, లోతుగా పరిశీలిస్తే ఇది మీడియాపై నియంత్రణకు వేసిన మొదటి అడుగుగా అనిపిస్తోంది. అత్యంత కీలకమైన ప్రశ్న ఒకటే!పౌర సంబంధాల కమిషనర్?కు ఆర్?ఎన్?ఐ (రిజిస్ట్రార్ అఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా) గురించి తెలియదా,లేక తెలిసి కూడా ఈ ప్రకటన చేస్తున్నారా!ఆర్?ఎన్?ఐలో నమోదు అయిన పత్రికలు,వాటి ప్రతినిధులు జర్నలిస్టులు కాదా! అక్రిడిటేషన్ కార్డు లేకపోతే జర్నలిజం చెల్లదా! ప్రభుత్వ శాఖ ఇచ్చే కార్డే జర్నలిస్టు గుర్తింపుకు ఏకైక ప్రమాణమా,ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా అక్రిడిటేషన్ అనే ఒక్క పదాన్ని ఆయుధంగా మార్చడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం.

**ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే**

రిపోర్టర్లు కాకుండా మాజీ ఎంపీపీలు,మాజీ శాసనసభ్యులు,మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్స్ పాటుగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు సైతం తమ వాహనాలన్నింటిపై 'ఆన్ గౌట్ డ్యూటీ', ఇతర అధికారిక స్టిక్కర్లు వినియోగిస్తున్న దాఖలాలు బహిరంగంగానే ఉన్నాయి.వాటిపై ఎందుకు తనిఖీలు లేవు.వాటిపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.చట్టం నిజంగా అమలవుతుంటే అది అందరికీ సమానంగా వర్తించాలి.మీడియాపై మాత్రమే వర్తిస్తేఅది చట్టం కాదు... కక్ష సాధింపు.ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నది ఏమిటంటే ఒక నిర్దిష్ట మీడియాపై లేదా ప్రభుత్వాన్ని ప్రశ్నించే మీడియాపై మాత్రమే అక్కసు వెళ్లగక్కే ప్రయత్నం.ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన సంకేతం.ఇటీవలి కాలంలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాకు కూడా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం చిలుక పలుకులు పలికింది. కానీ ఇప్పుడు ఇలాంటి చర్యలతో జర్నలిస్టుల మనసులను తీవ్రంగా కలచివేస్తోంది.ఒక వైపు హామీలు,మరో వైపు బెదిరింపులు ఇది ద్వంద్వ వైఖరికి పరాకాష్ఠ.మీడియా పని ప్రభుత్వానికి భజన చేయడం కాదు.ప్రజల తరఫున ప్రశ్నించడం, లోపాలను ఎత్తిచూపడం,నిజాన్ని బయటపెట్టడం. అది నచ్చకపోతే అక్రిడిటేషన్ పేరుతో భయపెట్టడం, తనిఖీల పేరుతో వేధించడం మీడియా గొంతు నొక్కే అపహాస్యపు చర్యలుగా చరిత్రలో నమోదవుతాయి .ప్రభుత్వం, అధికారులు ఒక విషయం గుర్తుంచుకోవాలి. మీడియాను నియంత్రించవచ్చు అనుకోవడం భ్రమ. నిజాన్ని ఆపవచ్చు అనుకోవడం అహంకారం. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభాన్ని బలహీనపరచే ప్రతి ప్రయత్నం చివరికి అధికారాల మీదకే తిరిగి పడుతుంది.చట్టం కావాలంటే చట్టంలా అమలు చేయాలి.కక్ష కావాలంటే ప్రజలే తీర్పు చెబుతారు.మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు సత్యాన్ని మరింత బలంగా బయటకు తీసుకొస్తాయి.

# మేడారం జాతరలో చిన్నపిల్లల భద్రతకు విస్తృత ఏర్పాట్లు

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసుల ముందస్తు చర్యలు**

**జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు**

**జైపూర్:జనవరి 27 (ప్రజాజ్యోతి):** దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క--సారక్క మహాజాతర సందర్భంగా చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు.లక్షలాది మంది భక్తులు తరలివచ్చే మహాజాతరలో ప్రతి సంవత్సరం అప్రమత్తత లోపంతో కొంతమంది పిల్లలు, వృద్ధులు కుటుంబ సభ్యుల నుంచి దూరమయ్యే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులను నివారించేందుకు పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మేడారం బస్సు నిలయం పరిసర ప్రాంతాలతో పాటు జాతర మార్గాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాలలో తల్లిదండ్రులు తమ చిన్నపిల్లల పేరు, చిరునామా, సంప్రదింపు సంఖ్యలు తదితర వివరాలను నమోదు చేసుకుని పిల్లల చేతికి ప్రత్యేక గుర్తింపు పట్టీలు ధరింపజేసుకోవచ్చని తెలిపారు. గుర్తింపు పట్టీల ద్వారా తప్పిపోయిన పిల్లలను తక్షణమే గుర్తించి, భద్రతతో తల్లిదండ్రులకు అప్పగించేందుకు వీలుంటుందని వివరించారు.భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి స్థాన నిర్ధారణ ఆధారిత అనుసరణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చామని ఏసిపి తెలిపారు. జాతరలో పాల్గొనే భక్తులు, ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధులు గుర్తింపు పట్టీలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.పిల్లలు, వృద్ధుల వివరాలను తెలుగు, హిందీ, తమిళం, ఆంగ్ల భాషల్లో నమోదు చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. గుర్తింపు పట్టీపై ముద్రించిన త్వరిత స్పందన సంకేతం ఆధారంగా సంబంధిత వ్యక్తి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉండటంతో, తప్పిపోయిన వారిని అతి తక్కువ సమయంలో వారి కుటుంబ సభ్యులకు చేర్చవచ్చని పేర్కొన్నారు.భద్రతా ఏర్పాట్లపై భక్తుల్లో అవగాహన కల్పించేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా దృశ్య రూపక సమాచారంతో విస్తృత ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. మహాజాతరకు వచ్చే భక్తులందరూ పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భద్రతా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు కోరారు.






# జిల్లాలో మున్సిపాలిటీ కార్పొరేషన్, వార్డ్ లల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని మున్సిపాలిటీ కార్పొరేషన్, వార్డ్ లల్లో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని మున్సిపాలిటీల అభివృద్ధి సిపిఎం తోనే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశంను కనికరపు అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలో వరద ముంపు సమస్య పై, బై పాస్ రోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పై రోడ్డు నిర్మాణం చేయాలని, సంగమళ్ళయ్య పల్లె నందు ఒర్రెపై బ్రిడ్జి నిర్మించాలని దీక్ష చేపట్టడం జరిగింది. డ్రైనేజీ, దోమల నివారణకు, సీసీసీ నస్పూర్ బస్టాండ్ వద్ద బస్సు షెల్టర్ , టాయిలెట్స్ ఏర్పాటు కోసం, ఇతర సమస్యల పరిష్కారం కొరకు పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు . అదే విదంగా లక్షెట్టిపేట్, చెన్నూరు, క్యాతనుపల్లి, పట్టణంలోని ప్రజలకు ఉపాధిహామీ పనులు కల్పించాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందని, ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ పట్టణల అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడుతున్నామన్నారు.కావున రాబోయే మున్సిపాలిటీ కార్పొరేషన్ మరియు వార్డ్ ల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని జిల్లాలోని మున్సిపాలిటీల ప్రజలను కోరుతున్నామన్నారు . ఈ సమావేశంలో ఎర్మ పున్నం, గోమాస ప్రకాష్ , బోడేంకి చందు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్, కొండగొర్ల లింగన్న, ప్రేమ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతినీ పరిశీలించిన సర్పంచ్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 27 ప్రజా జ్యోతి:** అసిఫాబాద్ జిల్లా అంకుసాపూర్? గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇంద్రమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ టెకం గంగారం, ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి, జాడి కవిత మరియు పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. పరిశీలన సమయంలో, అధికారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయమని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు తెలిపారు: "ఇంతకుముందు ఏ ప్రభుత్వమూ చేయని విధంగా, ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం ఇంటి కలను సాకారం చేసుకుంటుంది. రెండో విడతలో కూడా పేదలకు ఇళ్లు కేటాయింపు జరుగుతుంది." అధికారుల ప్రకారం, ఈ పథకం ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది మరియు ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవారికి న్యాయం అందించడం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు, ఇంద్రమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే పెద్దపీట వేస్తున్నది

- గత ప్రభుత్వం లో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు
- కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
- చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చేసిన మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే పెద్దపీట వేస్తున్నదని, గత ప్రభుత్వం లో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వార్డులలో అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. 14వ వార్డులో మొన్ననే 95 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఇంకా ఈ వార్డులో ఇప్పటికీ సుమారు 3 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. తాను ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు నన్ను ఆదరించారని నేను, నా సతీమణి ఇక్కడ ప్రచారం చేసామని అప్పుడు ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు లేవని, ఈ మున్సిపాలిటీలో ఇంకా ఎక్కువ అభివృద్ధి పనులు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు . అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల వరకు వైద్యం అందిస్తుంది త్వరలోనే చెన్నూరు లో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం చేసుకుందామన్నారు. సోమనపల్లి లో 250 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు . చెన్నూరు లో యువకులకు



మంచి ఉద్యోగాలు రావడానికి ఏటీసీ సెంటర్ శంకుస్థాపన చేయడం జరిగిందని తాను వచ్చాక సింగరేణిలో 80 శాతం స్థానికులకే ఉద్యోగాలు కల్పించామని, జైపూర్ పవర్ ప్లాంట్ లో 850 మెగావాట్ల ప్లాంట్ కు వచ్చే నెలలో శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు . ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం తో మేస్త్రీలు, ఇసుక ట్రాక్టర్ యజమానులకు ఉపాధి కలిగిందన్నారు . అప్పుడు చెన్నూరు లో కాలనీల్లో ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితులు ఉండేది డబుల్ బెడ్ రూం ఇస్తా అని ఇచ్చిందా అని ప్రశ్నించిన మంత్రి వివేక్ బీ ఆర్ ఎస్ పార్టీ అన్ని ఎన్నికల్లో వరసగా ఓడి పోతుందని అదే ఫ్రస్టేషన్ లో తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేవలం ప్రొసీడింగ్స్ కాపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని, ఖజానా అంతా ఖాళీ చేసి కేవలం కాగితాలకే పరిమితం చేసిన ఘనత గత ప్రభుత్వందని, బీ ఆర్ ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు .

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పీటంపై మున్నూరు కాపుల జండా ఎగరాలి

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఫిబ్రవరిలో జరుగనున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొదటి సారి జరుగుతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పీటంపై మున్నూరు కాపుల జండా ఎగరాలని మంచిర్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని మంచిర్యాల పట్టణం లోని ట్రాన్స్?పోర్ట్ భవనంలో మంగళవారం మంచిర్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం-2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు ., మంచిర్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ ఆవిస్కరణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాలు, ప్రాంతాల నుంచి మున్నూరు కాపు కులస్తులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సమస్త మున్నూరు కాపు కులస్తులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంకా జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గి సత్తయ్య లు మాజీ మున్సిపల్ విస్ చైర్మెన్ ,సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్ ,గాదె సత్యం,తౌటం సతీష్ ,రాళ్లబండి రాజన్న , బోలిసెట్టి కిషన్ ,శ్రీపతి సురేష్ కుమార్ ,గౌరవ అధ్యక్షుడు గొంగళ్ళ శంకర్ ,బోలిశెట్టి రాజలింగు ,ఎ శ్రీనివాస్, పుదరి తిరుపతి, సైన్ల మొండయ్య ,తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు . మున్నూరు కాపులు ఐఖ్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. మున్నూరు కాపులు ఒకరి కోసం సహాయం చేసుకోవాలని అన్నారు మున్నూరు కాపులను ఐఖ్యం చేయడంలో



క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు . మున్నూరు కాపులు ఐఖ్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మున్నూరు కాపు సంఘం నాయకులు తెలిపారు.,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులున్నారని, రాబోయే మున్సిపల్, మున్సిపాలిటి ఎన్నికల్లో అధిక శాతం మున్నూరు కాపులు గెలిచే లాగా అందరు కలసి కట్టుగా పార్టీలకు అతీతంగా కృషి చెయ్యాలని తీర్మానించారు. అదే విధంగా మంచిర్యాల మున్సిపాలిటీ కార్పోరేషన్‌గా మారిన తర్వాత 60 డివిజన్ లలో అధిక మంది మున్నూరు కాపులు గెలిచేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని, ఈ కార్పోరేషన్ బిసి లకు రేజర్వ్ అయినందున మనకు మంచి అవకాశం వచ్చిందని , ఈ అవకాశాన్ని వాదులు కోవద్దని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పీటంపై మున్నూరు కాపుల జండా ఎగరాలని తీర్మానం చేశారు. ఇక్కడ ఉన్న నాయకులు కాంగ్రెస్, బిఆరెస్ ,బిజెపి ఇతర ఈ రాజకీయ పార్టీల్లో ఉన్నా పోటీ చేయవచ్చని కానీ మున్నూరు కాపుల ఐక్యతతో కార్పొరేషన్ పీటం మంది కావాలని అన్నారు.



# గంగాపూర్ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అజ్మీర స్వామి నాయక్

**రెబ్బెన జనవరి 27 ప్రజా జ్యోతి :** రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆశీర్వాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీర. శ్యాం నాయక్. మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి. ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారితో కలిసి ప్రత్యేక పూజ చేశారు. ఈనెల 31వ తేదీ నుండి జరగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అజ్మీర.శ్యాం నాయక్ మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిందని. తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత అత్యధికంగా భక్తులు వచ్చే ఆలయాల్లో ఇది ఒకటిని. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తులసిరాం. మార్కెట్ కమిటీ సభ్యులు మారుతి. మాజీ జెడ్పిటిసి సోమయ్య. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోడల్ సుదర్శన్ గౌడ్. ఎం. డి. నిజం, రవి నాయక్, విజయ. దుర్గం రాజేష్. ఇందూరి తిరుపతి. గోగర్ల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఎలక్ట్రీషన్ డే వేడుక

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలో జాతీయ ఎలక్ట్రీషన్ డే వేడుకను మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముట్లను శుభ్రపరిచి పూజించారు.కేక్ కట్ చేసి ఎలక్ట్రీషన్ డే వేడుకను జరుపుకున్నారు. పలువురు ఎలక్ట్రీషన్లు మాట్లాడుతూ..విద్యుత్తు అతి ఎంముఖ్యమైనదని తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలను నడపడానికి, అనేక పనులకు ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ వినియోగంలో అంతరాయం కలిగినా, విద్యుత్ ఉపకరణాలు రిపేర్ కు వచ్చిన వాటిని రిపేర్ చేస్తుంటామని పేర్కొన్నారు.రానురాను రోజుల్లో ఎలక్ట్రీషన్ ఉపాధి కోల్పోతున్నారని కొందరు ఎలక్ట్రీషన్ కు ఉపాధి లేక వ్యవసాయ కూలి పనులకు కూడా వెళుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోయారు. ఎలక్ట్రీషన్ ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విద్యుత్ సిబ్బందికి పనిముట్లు ఇచ్చి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలించిన రూరల్ ఎస్సై సందీప్

**కాగజ్ నగర్ రూరల్: జనవరి27 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ నందిగుడా మున్సిపల్ పంపు హౌస్ పరిధిలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతరకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విధాలా సన్నాహాలు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సందీప్ తెలిపారు. జాతర ఏర్పాట్లను రూరల్ ఎస్సై సందీప్ స్వయంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లు, రాకపోకల నియంత్రణ, గద్దెల వద్ద క్యూలైన్లు, తాగునీటి వసతి, పరిశుభ్రత, లైటింగ్ వంటి అంశాలపై అధికారులకు, నిర్వాహకులకు సూచనలు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మక్క--సారలమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు సహకరించి ప్రశాంత వాతావరణంలో జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షులు తుమ్మ రమేష్, సభ్యులు పోలోజు శ్రీనివాస్, పిరిసింగుల శ్రీనివాస్, కోట శంకర్ తదితరులు పాల్గొని ఏర్పాట్ల వివరాలను ఎస్సైకి వివరించారు. భక్తుల సౌకర్యం, సంప్రదాయ పరిరక్షణే లక్ష్యంగా జాతర నిర్వహణ జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో మొదటిసారి ఎన్నికలకు రంగం సిద్ధం

- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బీసీ పీఠముకోసం క్యూ కడుతున్న బిసిలు

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని అతిపెద్ద మున్సిపాలిటీ అయిన మంచిర్యాల మొదటిసారి మంచాల కార్పొరేషన్ గా మారిన తర్వాత ఈ కార్పొరేషన్ లో ఉన్న 60 డివిజన్లకు ఎన్నికల నిర్వహించడానికి మంగళవారం నగారా మోగింది. కొత్తగా ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం ఓటర్లు 1 లక్ష,81 వేల 778 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 90 వెల 646 కాగా, మహిళలు 91 వేల 111 మంది, ఇతరులు 21 మంది ఓటర్లుగా ఉన్నారు. మొత్తం రాష్ట్రంలో 6 కార్పొరేషన్లు ఉండగా మంచిర్యాల మున్సిపాలిటీ కొత్తగా కార్పొరేషన్ గా ఏర్పాటు కావడంతో మొత్తం రాష్ట్రము ఏడు మున్సిపల్ కార్పొరేషన్ లు అయ్యాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠమును బీసీ జనరల్ కు కేటాయించారు. దాంతో బీసీలుగా ఉన్న అన్ని వర్గాల కులస్తులు, అనగా ఆశావాహులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షాలైన బీఆర్ఎస్ బిజెపి ఈ ప్రాంతంలో ఉన్న సిపిఐ పార్టీల గుర్తు నుంచి పోటీ చేయడానికి క్యూ కడుతున్నారు. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానుండటంతో




మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల్లో, అలాగే అన్ని రాజకీయ పార్టీల్లో హీట్ పెరిగిందని చెప్పవచ్చు. పోటీలో నిలబడాల నుకుంటున్న ఆశా వాహులు ఇప్పటికే ఆయా పార్టీలో కర్చీపులు వేసుకొని కూర్చున్నారు. అంతేకాదు ఎవరికి వారే తమక టిక్కెట్ వస్తుందని చాలామంది ప్రచారాన్ని కూడా ఇప్పటికే మొదలు పెట్టి ప్రచారాన్ని చేస్తున్నారు .నేడు ఎన్నికల నగారా మోగడంతో ఆయా పార్టీల నాయకుల వద్దకు ఆశావాహులు టికెట్ల కోసం పైరవీలను ప్రారంభించారు. నగారా మోగడం తో ఇక అభ్యర్థులకు అలాగే రాజకీయ పార్టీలకు ముందున్నది ముసల పండుగ.

# నిస్సహాయంగా మిగిలిపోతున్నారు

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి:త్రివేణి

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** 2024 నుండి రిటైర్మెంట్ అయినా అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ కు వెంటనే బెనిఫిట్ ఇవ్వాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు త్రివేణి అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూలై 2024 నుండి నేటి వరకు రిటైర్ అయిన అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం, రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు చెల్లించలేదని ఆరోపించారు.గ్రాట్యూటీ చెల్లించాలని 2022లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేంద్రం నేటికి అమలు చేయలేదన్నారు. ఐసిడిఎస్ పథకం 50 సంరాలు పూర్తి చేసుకుంది.ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగులు ప్రజలకు అనేక సేవలందించారు.కానీ వయస్సు పైబడ్డ తర్వాత ఎలాంటి గుర్తింపు లేకుండా అవమానకరంగా విధుల నుండి తొలగించబడ్డారు.వీరంతా



బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. వృద్ధాప్యంలో ఎలాంటి సామాజిక భద్రత, ఫించను లేకుండా నిస్సహాయంగా మిగిలిపోతున్నారు.ఫించన్ ప్రాథమిక హక్కుగా ప్రభుత్వం గుర్తించటం లేదు. మనకు కార్మిక చట్టాలను వర్తింప చేయటం లేదు. సామాజిక కార్యకర్తలని పిలవడం ద్వారా మనం నిర్లక్ష్యం చేయబడుతున్నారు. 2024లో రిటైర్ అయిన ఆయాలకు టీచర్లకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ఆ బాధతో టీచర్లు ఆయాలు తట్టుకోలేక తనువు చాలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఇస్తానన్న రెండు లక్షల రూపాయలు ఏ షరతులు లేకుండా బేషరతుగా పెన్షన్ సౌకర్యాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.




# మైనారిటీ గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభం..

ఉచిత విద్యతో బంగారు భవిష్యత్‌కు అవకాశం..

**కాగజ్ నగర్ రూరల్: జనవరి27 (ప్రజా జ్యోతి):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ మండలం బలగాల చింతగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల, కాగజ్ నగర్ బాలురు-1 లో 2026--2027 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి అడ్మిషన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు నేరుగా వచ్చి అడ్మిషన్ పొందవచ్చని, ఇందుకు ఎలాంటి రుసుము అవసరం లేదని వెల్లడించారు. అలాగే 6వ, 7వ, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు మైనారిటీ విద్యార్థులు మాత్రమే అర్హులని,5 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మైనారిటీ యేతర సీట్లకు లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇక్కడ చదివిన అనేక మంది విద్యార్థులు మంచి స్థాయికి చేరుకున్నారని తెలిపారు. సీట్ల వివరాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్?లో 75 శాతం సీట్లు మైనారిటీలకు, 25 శాతం సీట్లు మైనారిట్యేతరులకు కేటాయించామని చెప్పారు. ఆన్?లైన్?లో స్రవతీవఅం-వత్రీఅన్తుఖ.ఎన్ర్మ్న్ర్శ్జ.అఅ వెబ్?సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 7331170840ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ తెలిపారు.

### టీఆర్ఎస్(డి) పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మల్లయ్యను నియమించిన తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు

**జనవరి 27, సిర్పూర్(టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు టిఆర్ఎస్(డి) పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో పార్టీలో గోదావరి ఖని చెందిన మారముల్ల



మల్లయ్య పార్టీ కండవను కప్పి పార్టీలో ఆహ్వానించిన పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వసంతల్లి ఆనంద్ బాబు.అనంత రం పార్టీలో చేరిన మల్లయ్య ను పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా టిఆర్ఎస్( డి)పార్టీ అధ్యక్షులు డాక్టర్ వసంపల్లి ఆనంద్ బాబు మాట్లాడుతూ... టిఆర్ఎస్(డి) పార్టీ రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ నాయకత్వంలో పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ నీ అమ్మకానికి కృషిచేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఈదునూరి నర్సింగ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి చేదోడు వాదోడుగా అండగా ఉండి పార్టీ నిర్ణయాలను తూచా తప్పకుండా అధిష్ఠానం నిర్ణయం మేరకు తెలం గాణరక్షణసమితి డెమొక్రటిక్ పార్టీని బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.నిరుపేద లకు ఎక్కడ ఎలాంటి అన్యాయ మైన పోరాడుతానని, అదేవిధం గా నిరుపేదలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ నిస్వార్ధంగా సేవలు అందిస్తానని, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మారుమూల మల్లయ్య అన్నారు.

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో నామినేషన్ల స్వీకరణ, 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి నామినేషన్ స్వీకరించేందుకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో, క్యాతనపల్లి, బెల్లంపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఆయా మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-205051 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యుఎఫ్బియు) పిలుపులో భాగంగా బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె



**జనవరి 27, సిర్పూర్(టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బ్యాంక్ ఉద్యోగుల ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు.ఎఫ్.బి.యు) దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు మంగళవారం ఎస్బిఐ శివాజీ చౌక్ శాఖ వద్ద ధర్నా చేసి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మార్చి 2024లో జరిగిన 12వ వేతన సవరణ చర్చల సందర్భంగా, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఐదు రోజుల బ్యాంకింగ్ డిమాండ్?ను అంగీకరించి ఒప్పందం చేసుకున్నప్పటికీ, ఇప్పటి వరకు ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోకపోవడం వల్ల బ్యాంకు ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది కొరత, అధిక పని భారం, లక్ష్యాల ఒత్తిడి, డిజిటలైజేషన్ పేరుతో పెరుగుతున్న బాధ్యతలు, ఉద్యోగులపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పని--వ్యక్తిగత జీవన సమతుల్యత కల్పించాల్సిన డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆర్బిఐ, సెబీ, ఎల్ఐసి, నాబార్డ్, ఐఆర్డిఎ తదితర ఆర్థిక సంస్థల్లో వారానికి 5 రోజుల పని విధానం అమలులో ఉండగా, బ్యాంకు ఉద్యోగులకు మాత్రం దీనిని అమలు చేయకపోవడం అన్యాయమని యుఎఫ్బియు స్పష్టం చేస్తోందనీ అన్నారు. డిమాండ్స్: 1) ఐదు రోజుల పని విధానం తక్షణమే అమలు చేయాలి. 2) ఐబిఎ తో కుదిరిన ఒప్పందాలను గౌరవించి అమలు చేయాలి. 3) బ్యాంకు ఉద్యోగుల పని భారం తగ్గించాలి. అనే డిమాండ్ల సాధన కోసం సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు, ఖాతాదారులు ఉద్యమానికి సహకరించలని కోరారు. వీరికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ విలాస్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐఓఎ రీజినల్ సెక్రటరీ అనికేత్ జాదవ్, ఎస్బిఐ ఎస్యుహెచ్సి రీజినల్ సెక్రటరీ సురేందర్, ఎస్బిఐ ఎస్యుహెచ్సి ఆర్గనైజింగ్ సెక్రటర్ పరమేశ్వర్, ఎస్బిఐ ఓబిసి రీజినల్ సెక్రటరీ వినయ్ కుమార్, ఎస్బిఐ ఓబిసి అసిస్టెంట్ రీజినల్ సెక్రటరీ రాజన్న, ఎస్బిఐ ఎస్ఈడబ్లూఎ ఆడే భాష, ఎస్బిఐ ఎస్ఈడబ్లూఎ రమేష్, చీఫ్ మేనేజర్లు సురేష్, కృష్ణ సుమంత్, మేనేజర్ బాలకృష్ణ, యూనియన్ నాయకులు సాయినాథ్, షాహెర్, టీజీబి బ్యాంకు సిబ్బంది అడేళ్ళు, ప్రత్విరాజ్,రమణ, యుకో బ్యాంకు సిబ్బంది నాగరాజు, భూమేష్, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర సిబ్బంది స్వామి, హరికిషన్, నగేష్, ఎడిసిసి బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మరియు బ్యాంకు సిబంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించాలి: కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్,టౌన్ జనవరి 27 ప్రజా జ్యోతి:** విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన, పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలం పాడిబండ గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో బోధనా విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వండిన రాగి జావాను స్వయంగా తాగి రుచి చూసిన కలెక్టర్, భోజనం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది

**మంచిర్యాల, 27, జనవరి ( ప్రజా జ్యోతి ):** టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ క్యాలెండర్ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని ఇందులో పొందుపరిచిన ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ చంద్రయ్య అన్నారు .అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి, యూనిట్ కార్యవర్గం కు శుభాకాంక్షలను తెలిపారు. టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ క్యాలెండర్ ను మంగళవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య ఆవిష్కరణ చేశారు. టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ చంద్రయ్య, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ , కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ క్యాలెండర్ , టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ చంద్రయ్య మాట్లాడారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కోశాధికారి సతీష్ కుమార్ , ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్ రాజు సంయుక్త కార్యదర్శిలు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్ మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అధికారులకు టీయూడబ్ల్యూజే డైరీల అందజేత



**నిర్మల్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నూతన సంవత్సరము 2026కు సంబంధించిన డైరీలను జిల్లా అధికారులకు అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్ నాయకత్వంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకీ షర్మిల, జాయింట్ కలెక్టర్ కిశోర్ కుమార్లకు ఈ డైరీలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పత్రికా రంగం నిర్వహిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్ర జర్నలిస్టులదని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలోనూ ప్రజాహిత కార్యక్రమాలకు, సామాజిక అవగాహన కార్యక్రమాలకు మీడియా మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమని, ప్రభుత్వ, ప్రజల మధ్య వారధిగా పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల ఆశోక్, జల్ద మనోజ్, రాజేశ్వర్,కూన రాజు, వేణు, ప్రతినిధులు పాల్గొన్నారు

# అప్పపెల్లి బ్రిడ్జి పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 27 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ నుంచి అప్పపెల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో గతంలో నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి, గ్రామస్తుల రవాణా ఇబ్బందులను తొలగించాలని కోరుతూ గౌరవ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఇర్దండి వినోద్, శ్రీధర్, తిరుపతి, చంద్రయ్య తదితరులు ఎమ్మెల్యేను కలిసి, బ్రిడ్జి పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పెండింగ్?లో ఉన్న బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# ఇందిరమ్మ ఇండ్లను వేగంగా పూర్తి చేయాలి...

**సోమిని సర్పంచ్ పెగడపల్లి సరిత....**

**చింతలమానేపల్లి:జనవరి 27,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం పరిధిలోని సోమిని గ్రామపంచాయతీ గేర్రగూడ లో మడవి సుజాత సుభాష్ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ కొలతల ప్రకారం న్యాయతతో నిర్మించుకోవాలని అన్నారు, లబ్ధిదారుల మధ్య దళారుల మాటలు విని మోసపోవద్దని అన్నారు, వారి వెంట వార్డ్ సభ్యులు ఆత్రం సంగీత వెంకటేష్ కారోబార్ కొండ్ర తిరుపతి,కామటి పెగడపల్లి కిషన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# సుగుణక్కకు గంగాపూర్ జాతర కు ఆహ్వాన పత్రిక అందజేత

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 27 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గంగాపూర్ ఆలయంలో నిర్వహించనున్న జాతర మహోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ చైర్మన్ లెండిగూరె జైరాం, డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుగుణక్కను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుగుణక్క కూడా ఆలయ కమిటీ చైర్మన్?తో పాటు సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈనెల మొదటి వారంలో గంగాపూర్ ఆలయ జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సుగుణక్క, ఈసారి కూడా జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని అవసరమైన ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్యం, తాగునీరు, విద్యుత్, భద్రత వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, వైభవోపేతంగా జరగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు ఎల్. గంటుమెర్ (ఆర్‌టీఏ మెంబర్), లావుద్య రమేష్, బి. నర్సింగ్ రావు, సోన్లె సంతోష్ బాబు, దుర్గం వెంకట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో భాగంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** 2వసాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 8500844365 నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల సమాచారం కొరకు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదు చేసేందుకు సంప్రదించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రజలతో నేరుగా మమేకమవడమే కాంగ్రెస్ లక్ష్యం: శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 27 ప్రజాజ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని బజార్వడీ, హడ్కో కాలనీ వార్డు నెంబర్లు 05, 17లలో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల దుస్థితి, వీధిదీపాలు, పారిశుధ్యం తదితర అంశాలపై శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వయంగా పరిశీలన చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని శ్యామ్ నాయక్ పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేదలకు సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు మారుతి పటేల్, సీనియర్ నాయకులు ఎం.డి. నిజాం, మల్లి కార్జున్, ఇమ్రాన్, ఆబ్బా, బాలకృష్ణ, అయూబ్, సాయి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# మీలాంటి నాయకుల వల్లే వర్కింగ్ జర్నలిస్టులు ప్రజా సేవ వృత్తిలో స్వేచ్ఛ గా ఉన్నారు

**ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** మీలాంటి నాయకుల వల్లే వర్కింగ్ జర్నలిస్టులు ప్రజా సేవ వృత్తిలో స్వేచ్ఛ గా ఉన్నారని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వర్కింగ్ పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి అక్రిడేషన్ గడువును పొడిగిస్తూ.. ప్రెస్ స్టిక్కర్స్ అక్రిడేషన్ ఉన్నవారే వాహనాలపై వాడాలనే..నిబంధనలు నాయకులు అలుపెరుగని పోరాటాన్ని జిల్లా పలువురు పాత్రికేయులు అభియోగాలను వ్యక్త పరిచారు. అక్రిడేషన్ ఉన్నవారే ప్రెస్ అనే పదాన్ని వాహనాలపై వాడకం నిబంధనలను ఆ నాయకుల వినతికి పాత్రికేయులు దాసోహం పలికారు. మీలాంటి జర్నలిస్ట నాయకులు ఉన్నంత కాలం ప్రజా సేవలో ఎల్లప్పుడూ వర్కింగ్ జర్నలిస్టులు ఉంటారని భావజాలాన్ని తెలిపారు. మీడియా అక్రిడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

**'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి**

అక్రిడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రిడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రిడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలు న్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆపేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రిడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



# గంగాపూర్ ఆలయంలో శ్యామ్ నాయక్ ప్రత్యేక పూజలు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి: శ్యామ్ నాయక్**

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 27 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్న స్వామివారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, గంగాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందినదని, తిరుమల తిరుపతి దేవస్థానం తరువాత అత్యధికంగా భక్తులు వచ్చే ఆలయాల్లో ఇది ఒకటని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతున్నారని చెప్పారు. అలాగే, ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో తన వంతు సహకారం అందిస్తానని శ్యామ్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తులసి రామ్, మార్కెట్ కమిటీ సభ్యులు మారుతి, మాజీ జడ్పీటీసీ సోమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోడెం సుదర్శన్ గౌడ్, ఎం.డి. నిజాం, రవినాయక్, విజయ, దుర్గం రాజేష్, ఇందూరి తిరుపతి, గోగర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ బీఫామ్ అందుకున్న మొట్టమొదటి వ్యక్తి సిరాజుద్దీన్



**జనవరి 27, సిర్పూర్(టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కల్లూరు మండలం 13వ వార్డుకు చెందిన సిరాజుద్దీన్ కు టిఆర్ఎస్ (డి)పార్టీ నుండి మొట్టమొదటి బి ఫాం ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తన ప్రియ మిత్రుడు అయిన సిరాజుద్దీన్ కు పార్టీ మెటీరియల్ తో పాటు పూర్తిస్థాయిలో బీఫామ్ టికెట్ ను చేతులమీదుగా మొదటి మొదటి సారిగా అందించానని ఆ పార్టీ అధినేత నరాల సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం జిల్లా తన సొంత మండలం అయినా కల్లూరు గ్రామము 13వ వార్డుకు కు చెందిన సిరాజోద్దీన్ తన స్నేహితుడని అతని అదృచుక మో,అదృష్టమో, అనుకోకుండా అనుకోకుండా జరిగిందో గాని అతనికి తన పార్టీ టిఆర్ఎస్(డి) మొట్టమొదట బీఫామ్ అందు కున్న ఏకైక వ్యక్తి తన స్నేహితుడు సిరాజుద్దీన్ అందుకోవడం సంతోషకరంగా,ఆనందదాయకంగా ఉందని అన్నారు. కాబట్టి నా సొంత మండలంలో సిరాజుద్దీన్ 13వ వార్డులో గెలిచే విధంగా శాయ శక్తుల ప్రయత్నం చేస్తానని అన్నారని అన్నారు.ఇంతకు ముందు సిరాజుద్దీన్ ఎంపిటిసిగా ఉన్నారని అన్నారు.

# టాక్లి గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారం

**బాసర జనవరి 27 (ప్రజా జ్యోతి):** బాసర మండలం కేంద్రంలోని టాక్లి గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో రెండు రోజుల నుంచి పిచ్చి కుక్కలు ఒక మహిళ పై అలాగే సుమారు 14 పశువులపై తీవ్రంగా దాడి చేశాయి. ఈ సంఘటన తెలియగానే గ్రామ సర్పంచ్ షెల్కే విష్ణు వెంటనే పశువైద్యాధికారి డా. రాజేష్ ను సంప్రదించగా మంగళవారం పశు వైద్య సిబ్బంది గణేష్, వినాయక్ లు గ్రామానికి వచ్చి కుక్క కాటుకు గురైన పశువులను ప్రథమ చికిత్స చేసి రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ ఘటనతో గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు పిల్లలపై దాడి చేయకముందే పిచ్చికుక్కల సమస్య నివారణ చర్యలు తీసుకోవాలని అలాగే ఆసుపత్రులలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని పశువైద్యాధికారికి సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు యోగేష్ పటేల్, రైతులు వినాయక్ పటేల్, గ్రామస్తులు ఉన్నారు.



# జోష్ పెంచబోతున్న మున్సిపల్ ఎన్నికలు

**నిర్మల్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రేపటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కచ్చితంగా అమలు చేస్తామని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు, సాధారణ ప్రజలు అందరూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ప్రణాళికను రూపొందిస్తామని, పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సంఖ్యలో పోలీస్ అధికారులను,సిబ్బందిని,అవసరమైన చోట అదనపు బలగాలను మోహరిస్తామని తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు బందోబస్తు, మొబైల్ పెట్రోలింగ్ బృందాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.లైసెన్స్ కలిగిన ఆయుధాలు ఉన్న వారు వాటిని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో జమ చేయాలని ఆదేశించారు. అలాగే అక్రమ ఆయుధాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, పట్టుబడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు ఎలాంటి అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించరాదని తెలిపారు.సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, విద్వేషపూరిత సందేశాలు, రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్?కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.ఎన్నికల ప్రక్రియలో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంటుందని, ప్రజల సహకారంతోనే శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# సైబర్ బాధితులకు అండగా జిల్లా పోలీసులు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణానికి చెంది న మహబూబ్ ఖాన్ సియాస త్ అనే ఉర్దూ పత్రిక లో రిపోర్ట ర్ గా విధులు నిర్వర్తిస్తున్నా డు. ఈయన గత 2024 సం వత్సరం మార్చి నెలలో తన మొబైల్ ఫోన్ ను పోగొట్టు కు న్నాడు, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ఆధారంగా సైబర్ క్రిమ్ నిందితులు తన అకౌంట్ నుం డి విడతలవారీగా గత నవం బర్ 2025 వరకు తన అకౌం ట్లో ఉన్న 2.45 లక్షలను తస్క రించారు. తన సొంత అవస రాల నిమిత్తం బ్యాంకుకు వెళ్ల గా అసలు నిజం వెలుగులోకి వచ్చింది, తనకు తెలియకుం డానే తన అకౌంట్ నుండి డ బ్బులు పోవడంతో, బ్యాంకు అధికారులు తెలిపిన నిజాల ప్రకారం సైబర్ క్రైమ్ జరిగింద ని వెంటనే 1930కి ఫిర్యాదు చేయడంతో చివరగా మోసపో యిన డబ్బుల నుండి 20వేల రూపాయలు నిందితుడి అకౌం ట్లో ఫ్రీజ్ చేయడం జరిగింది. ఈ డబ్బులను జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జడ్జి సహాయంతో 20వేల రూపాయలను తిరిగి చెక్కు ద్వారా వచ్చే విధంగా ఇ తరులను జారీ చేశారు. వచ్చి న చెక్కును జిల్లా ఎస్పీ బాధి తునికి అందజేయడంతో,




బాధి తుడు సంతోషం వ్యక్తం చేశా డు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 కి గోల్డెన్ హవర్ లో ఫి ర్యాదు చేసిన యెడల మోస పోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే విధంగా చేయవ చ్చని తెలిపారు. ఆర్థిక నేరాల లో ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రా డ్, లోన్ ఫ్రాడ్, సైబర్ అరెస్ట్, డిజిటల్ అరెస్ట్, నకిలీ వెబ్ అప్లికేషన్లు, ఏఐ ఆధారిత మో?సాలు ప్రస్తుతం చలామణి లో ఉన్నాయి, వాటి వల్ల అప్ర మ త్తతో ఉండాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్ర మంలో సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ గోపికృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో మరో అవినీతి చేప

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 27, (ప్రజా జ్యోతి):** ఏసీబీ అధికారులు వేసిన వల లో మరో అవినీతి చేప చెక్కిం ది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల త హసిల్దార్ కార్యాలయంలో సీ నియర్ అసిస్టెంట్ గా పని చేస్తు న్న ఒక ఉద్యోగి రైతు నుంచి రెండు లక్షల లంచం తీసుకుం టుండగా రెడ్ హ్యాండెడ్ గా ప? ట్టుకున్న ఏసీబీ అధికారులు మరో వలవేసి మరో అవినీతి చేపను పట్టుకున్నారు. బజార్ హత్నూర్ ఘటన మరువక ముందే ఆదిలాబాద్ జిల్లాలో మరో అవినీతి చేప చిక్కడం క లకలం రేపుతుంది. నార్నూర్ మండలంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నుంచి బిల్లు మం జూరు కోసం 20 వేల లంచం తీసుకుంటుండగా



నార్నూర్ హౌసింగ్ ఏఈ శ్రీకాంత్ ఏసీబీకి చిక్కారు. తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని ఓ లబ్ధిదారుడు అధికారులకు దరఖాస్తు చేసు కోగా ఆయనకు ఇల్లు మంజూ రు అయినప్పటికీ ఆ ఇల్లు తా ను మంజూరు చేయించానని లేకుంటే మళ్లీ కేన్సల్ అయ్యే అవకాశం ఉందని చెప్పడంతో ఆందోళన చెందిన ఆ లబ్ధిదారు డు ఆందోళ న చెంది న లబ్ధి దా రులడు మళ్లీ సంప్రదించాడు. ఇదే అవ కాశంగా భావించి ఏ ఈ శ్రీకాంత్ 20?వేలు లంచం డి మాండ్ చే యడంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయిం చాడు. ఈ మేరకు ఆ లబ్ధిదా రుడు 20 వేల లంచం ఇస్తుం డగా ఏసిబి అధికారులు మం గళవారం సాయంత్రం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు? ఏఈ శ్రీకాంత్ ని అ రెస్ట్ చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టు కు తరలించినట్లు అధికారులు తెలిపారు.



## మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**అమల్లోకి వచ్చిన కోడ్ జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగు**

**ఖానాపూర్ జనవరి 27( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికల నగర మోగింది దీంతో ఆయా పట్టణాల్లో గల జాతీయ నాయకుల స్వర్గీయ ఎన్టీఆర్ వైయస్సార్ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ మహాత్మ గాంధీ తో పాటు వివేకానంద శివాజీ తదితర విగ్రహాలకు అధికారులు ముసుగులు వేశారు ఫిబ్రవరి 11 జరగనున్న మున్సిపల్ ఓటింగ్ నేపథ్యంలో ఆయా పార్టీలకు చెందిన నాయకుల విగ్రహాలను చూడగానేఓటర్లు ప్రభావితం అవుతారన్న దాంతో ఎలక్షన్ కమిషన్ ఈ చర్యలు చేపట్టింది.

## గ్రామ అభివృద్ధియే లక్ష్యం: వీధి దీపాలు ఏర్పాటు చేసిన పిచరా గ్రామ సర్పంచ్



**నేరడిగొండ, జనవరి 27 (ప్రజా జ్యోతి):** మండలంలోని పీచర గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని గ్రామ సర్పంచ్ బైరి లింగవ్వ – రాజేందర్ అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గ్రామంలోని పలు వీధుల్లో కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా కొన్ని వీధుల్లో లైట్లు లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ వెంటనే స్పందించి.చర్యలు చేపట్టారు. స్వయంగా పర్యవేక్షిస్తూ విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లను అమర్చించారు. ఈ సందర్భంగా బైరి లింగవ్వ – రాజేందర్ మాట్లాడుతూ, గ్రామస్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వీధి దీపాలతో పాటు మురికి కాల్వల శుభ్రత, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సమస్యను గుర్తించి.తక్షణమే పరిష్కరించి నందుకు గ్రామ ప్రజలు సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఎట్ హోమ్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి, (ప్రజా జ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవ వే డుకల సందర్భంగా సోమవా రం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో ఎట్ హోమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మా నికి జిల్లా ప్రధాన న్యాయమూ ర్తి ప్రభాకర్ రావు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాద వ్, వెడ్మ బొజ్జు, జిల్లా అటవీ అ ధికారి ప్రశాంత్ బాజీరావు పా టిల్, అదనపు కలెక్టర్లు శ్యామ లాదేవి, రాజేశ్వర్, ప్రజా ప్రతి నిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికా రులు, ఉపాధ్యాయులు, వి ద్యార్థులు తదితరులు హాజర య్యారు.

# బోథ్‌లో 'ప్రేరణ' క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**బోథ్, జనవరి 27 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల జనవరి 28 నుండి నిర్వహించనున్న 'ప్రేరణ' ఆదిలాబాద్ జిల్లా స్థాయి బాలికల క్రీడా, సాంస్కృతిక పోటీలు-2026 కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జనవరి 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు బాలికా సాధికారత ప్రతిభను గుర్తించడం - భవిష్యత్తు నిర్మాణం" అనే నినాదంతో ఈ క్రీడా సంబరాలు జరగనున్నయని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ప్రారంభోత్సవం లో గుస్సాడి నృత్య ప్రదర్శన, రెండవ రోజు ప్రత్యేక మ్యాజిక్ షో, మూడవ రోజు ముగింపు వేడుకల్లో జబర్దస్త్ టీమ్ ప్రదర్శన, బహుమతి ప్రదానోత్సవం



నిర్వహించనున్నామన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, సంక్షేమ శాఖల అధికారులు మిల్కా, రాజలింగం, డిడి అంబాజీ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పేరు మార్పు తగదు
## పెంబి సర్పంచ్ సత్యనారాయణ స్వామి

**ఖానాపూర్ జనవరి 27 (ప్రజా జ్యోతి ) :** గ్రామీణ పేదల మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం సరికాదని పెంబి సర్పంచ్ సత్యనారాయణ స్వామి అన్నారు మంగళవారం ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ స్వామి కేంద్ర ప్రభుత్వం మహాత్ముని పేరు తొలగించి వికసిత్భారత్ జిరాంజిగా మార్చడం అన్యాయమన్నారు రానున్న రోజుల్లో పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత శంకర్,చారి,అజ్జన్న తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు గోపి శంకర్ తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ డిపిఎంగా లంకా సు గంధ
**జిల్లా కలెక్టర్, జడ్జి చేతుల మీదుగా ప్రశంస పత్రం**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ సెర్ప్ కార్యాలయంలో ఫైనాన్స్ డిపిఎంగా విధులు ని ర్వహిస్తున్న లంకా సుగంధ ఉ త్తమ డిపి?ఎం గా నిలిచారు. 77 వ గణతంత్ర దినోత్సవ సంద?ర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ మై దానంలో జిల్లా జడ్జి ప్రభాకర్ రావు, జిల్లా కలెక్టర్ రాజీర్షాషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, చేతుల మీదుగా ఉత్తమ ఉద్యో గి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. లంక సుగంధ జిల్లా పే దరిక నిర్మూలన సంస్థలో 2001లో కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా ఉద్యోగంలో చేరి అంచలం చెలుగా మంచి సేవ నిబద్ధతతో తన విధులు తాను సక్రమంగా నిర్వహిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ ఏపీఎంగా పదోన్నతి పొంది ప్రస్తుతము ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని డి ఆర్ డి ఏ సెర్ప్ కార్యాలయంలో ఫైనాన్స్ డిపిఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ విధి నిర్వహణలో నియమ నిబంధనలతో ఉంటూ గత 24 సంవత్సరాలుగా జిల్లాలోని పలు మండలాలలో పలు రకాలగా బ్యాంకు లింకేజీ ఫామ్ డిపి ఎంగా విధులు నిర్వహిస్తూ ఎందరో నిరుపేద, పేద గిరిజన ప్రాంతాలలోని గిరిజన మహిళలకు,కుటుంబాలకు సెర్ప్ సంస్థ ద్వారా అమలవుతున్న వ్యవ సాయ ఆధారిత పథకాలు, పీ ఎం ఎఫ్ఎం పిఎంఈజీపి పౌల్ట్రీ ఫార్మ్ వ్యవసాయ పరికరాలు నిరుపేద కుటుంబాలకు అందించి ఎందరో నిరుపేదలు పేదల జీవితాలలో వెలుగు లంకా సుగంధ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న శుభ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధి కారి రాథోడ్ రవీందర్ ఏపిడి గోవిందరావు తోటి డిపిఎం లు శోభా ఉంది తెలియరాణి. రమాకాంత హేమలత. వకులా. మల్లేష్. వెంకట సాయి ప్రసాద్ జ్ఞాను. శేష రావు ఏపిఎంలు స్వామి శ్రీనివాస్ శుద్ధోధన్ పద్మ మాధవ్. భోజ్జా సంతోష్ కార్యాలయంలో పనిచేసే అడ్మిన్ అసిస్టెంట్లు వసీం రాజ్యలక్ష్మి రాజు ప్రకాష్ స్వామి తూల హరి కృష్ణ రాజేశ్వర్ కీరన్ సవిత పలువురు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# బిసి సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 27,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లాలోని వివిధ బీసీ ప్రీ మెట్రిక్ సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. మంగళవారం బాసర ఐఐఐటీ ప్రాంగణంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నిపుణులు పరీక్షలపై భయం, ఒత్తిడిని అధిగమించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఉన్న సమయాన్ని పకడ్బందీగా వినియోగించుకొని పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలో శిక్షణ ఇచ్చారు. పలువురు సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ లు సబ్జెక్టుల వారిగా తరచూ అడిగే ప్రశ్నలు, పరీక్ష రాసే మెలుకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎబిసిడిఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బోనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జనవరి 27 (ప్రజా జ్యోతి ) :** కానప్పుడు నియోజకవర్గంలోని కడెం మండలం భుత్కూర్ గ్రామం లో గౌడ కులస్తులు నిర్వహిస్తున్న ఎల్లమ్మ బోనాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే ని సర్పంచ్ సింగరి విజయ కిషన్ తో పాటు గౌడ సంఘకులస్థులు, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్,మాజీ ఎంపీపీ సింగరి కిషన్, నాయకులు రమేష్ రావు, నాగరాజు, మండల సర్పంచ్ లు గోపాల్, మహేష్, నరేష్, గంగన్న, ఉప సర్పంచ్ లు గోపాల్, మహేందర్ రెడ్డి, భూమేష్,నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వాహణకు సిద్ధంగా ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 27, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో పారదర్శకమైన ము న్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉం డాలని రాష్ట్ర ఎన్నికల కమిష నర్ రాణి కుముదిని ఆదేశించా రు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీడీఎంఏ సె క్రటరీ శ్రీదేవి, ఉన్నతాధికారుల తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎ స్పీలు, మున్సిపల్, సంబంధిత అధికారులకు నిర్వహించిన వీ డియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ అ ధికారులతో కలిసి హాజర య్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడు తూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీ లలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉం డాలని తెలిపారు. ఎన్నికల నో టిఫికేషన్ విడుదల అయిన ప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉం టుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సా మగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రా లు, కౌంటింగ్ కేంద్రాలు, జోన ల్, నోడల్ అధికారులు, పర్య వేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది ని యామకం ప్రతి అంశంలో జాగ్ర త్తగా వ్యవహరించాలని తెలి పారు. రాజకీయ పార్టీలు, అ భ్యర్థులు ఎన్నికల ప్రవర్తన ని యమాలని ఖచ్చితంగా పాటిం చాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉం డాలని తెలిపారు. పోలింగ్, నా మినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూ మ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పో లీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నిక లలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏ ర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రా?ల లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చే యాలని తెలిపారు. పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా ఎన్నిక లు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగిం చుకునేలా చర్యలు తీసుకోవా లని తెలిపారు. ఎన్నికల ప్రక్రి య ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవస రమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధం గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్ మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్డీఓ, డిఆర్డీఓ, ఇతర అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 27 ,( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. రాష్ట్రంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదలైనందున, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం నిర్మల్, భైంసా, ఖానాపూర్ మూడు మున్సిపాలిటీలలో, 244 పోలింగ్ కేంద్రాల్లో, 80 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్వోలు, ఏఆర్వోలు, ఇతర అధికారుల విధులకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రేపు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 30వ తేదీ, సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని వివరించారు. రేపటి నుంచే వార్డుల వారిగా ఎలక్టరోల్స్ ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈనెల 31వ తేదీన నామినేషన్ల పరిశీలన పూర్తి చేయడంతో పాటు, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితాను ప్రదర్శిస్తామని అన్నారు. ఫిబ్రవరి 11 వ తేదీన ఎన్నికలు నిర్వహించి, 13 వ తేదీన ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ మొదలుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని అన్నారు. లైసెన్సు గల ఆయుధాలు కలిగిన వ్యక్తులు, వెంటనే తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించాలని వివరించారు. సరియైన పత్రాలు లేనిదే అనుమతికి మించి నగదు వెంట తీసుకెళ్లడం నిషేధమని అన్నారు. అక్రమ మద్యం, నగదుపై నియంత్రణ ఉంచుతామని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 27 ,( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో శంకర్, డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బల్దియాల్లో ఎన్నికల నగారా

రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల నగారా మోగింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న బల్దియా ఎన్నికల షెడ్యూల్ రానే వచ్చేసింది. మొత్తం ఒకే దఫాలో పోలింగ్ నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణికుముదిని ప్రకటించారు. ఇవాళ ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ నెల 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. 31 స్క్రూట్నీ ఉంటుంది. మరుసటి రోజు ఫిబ్రవరి 1న స్క్రూట్నీలపై అప్పీల్ కు అవకాశం ఇస్తారు. 3వ తేదీ వరకు ఉపసంహరణలకు చాన్స్ ఉందని రాణి కుముదిని తెలిపారు. ఫిబ్రవరి 11న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బల్దియాలు, కార్పొరేషన్లలో పోలింగ్ నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 52 లక్షల 43 వేల మంది పట్టణ ఓటర్లు ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 13వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించి కౌన్సిలర్/కార్పొరేటర్ విజేతలను ప్రకటిస్తారు. ఎన్నికైన కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్లను, కార్పొరేటర్లు మేయర్లను ఎన్నుకుంటారు. వచ్చే నెల 16తో మున్సిపల్, కార్పొరేషన్ల ఎన్నికల ప్రక్రియ ముగియనుంది.

# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 27, (ప్రజా జ్యోతి):** పట్టణ స్థానిక సంస్థల 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం సాయంత్రం ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 28 నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ దృష్ట్యా, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప? సంహరణ, గుర్తుల కేటాయింపులో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించడంలో ఆర్.ఓలు, ఏ. ఆర్. ఓల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల కోడ్ అమలులో అలసత్వం వహించకూడదని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, నోడల్ అధికారి మనోహర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చప్రాల లో గ్రామ సభ

**ఆదిలాబాద్ టౌన్ జనవరి 27 (ప్రజా జ్యోతి ):** బేల మండలం చప్రాల లో సర్పంచ్ ఉప సర్పంచ్ , గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ తీర్మానం చేశారు. తీర్మానంలో వారు తెలియజేస్తూ ప్రజలు పని చేసే రాజ్యాంగ హక్కుకు మా మద్దతును పునరుద్ఘాటిస్తున్నామని మరియు ఈ గ్రామ సభ ద్వారా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (వీ+బీ=జు+రా)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. పని కోరిన వెంటనే పని పొందే ప్రజల చట్ట పరమైన హామీని, సంవత్సరంలో ఏ సమయంలోనైనా పని కోరే హక్కును, వీ+బీ=జు+రా యొక్క దేశ వ్యాప్త స్వభావాన్ని, మరియు పనులను ఎంచుకోవడానికి మరియు ప్రణాళిక చేయడానికి గ్రామ పంచాయతీకి ఉన్న హక్కును పునరుద్ధరించాలని వ్యక్తం చేశారు.

